# మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్



మృతులు..
మడ్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా,
దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్

ఎంపికైన హిడ్మా.. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరొందారు. ఆయన స్వస్థలం ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామం. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ హిడ్మా పనిచేశారు. మావోయిస్టు ఉద్యమానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. కేంద్ర కమిటీ సభ్యుడు, మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కమాండర్ మడ్వి హిడ్మా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర కాల్పుల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. విశేషమేమిటంటే, నవంబర్ 30లోపు హిడ్మాను పట్టుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విధించిన గడువుకు 12 రోజుల ముందే భద్రతా బలగాలు ఈ లక్ష్యాన్ని ఛేదించాయి. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్-ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దుల్లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో హిడ్మా తీవ్ర గాయాలతో మరణించాడు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కీలకమైన మావోయిస్టు డాక్యుమెంట్లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ పరిణామంపై ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా స్పందించారు. "ఏపీ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతోనే ఈ ఆపరేషన్ చేపట్టాం. నక్సలిజం నిర్మూలనలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుంది" అని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రణాళికలో భాగంగానే హిడ్మా లాంటి అగ్రనేతలే లక్ష్యంగా బలగాలు ముందుకు సాగుతున్నాయి. హిడ్మా మృతితో మావోయిస్టు అండర్‌గ్రౌండ్ నెట్‌వర్క్‌కు కోలుకోలేని దెబ్బ తగిలినట్లయిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ విజయంతో బలగాలు ఆ ప్రాంతంలో కూంబింగ్‌ను మరింత ముమ్మరం చేశాయి. ఇటీవల హిడ్మాను లొంగిపోవాలని కోరుతూ ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ ముఖ్యమంత్రి విజయ్ శర్మ స్వయంగా ఆయన తల్లితో కలిసి భోజనం చేసిన సరిగ్గా 8 రోజులకే, భద్రతా బలగాల చేతిలో హిడ్మా హతమయ్యాడు. మావోయిస్టు ఉద్యమానికి ఇది గట్టి ఎదురుదెబ్బ. ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ)లోని అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం 6:30 నుంచి 7:00 గంటల మధ్య భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, సెంట్రల్ కమిటీ సభ్యుడు మడ్వి హిడ్మా, అతని భార్య రాజే, నలుగురు గన్‌మన్‌లు మృతి చెందినట్లు ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ అదనపు డీజీ మహేశ్ చంద్ర లడ్డా మీడియాకు వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌కు కేవలం 8 రోజుల ముందు, అంటే నవంబర్ 10న, ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ మావోయిస్టుల కంచుకోట అయిన సుక్మా జిల్లాలోని పూవర్తి గ్రామానికి భారీ బందోబస్తు నడుమ వెళ్లారు. అక్కడ హిడ్మా తల్లిని కలిసి, ఆమెతో కలిసి భోజనం చేశారు. తన కుమారుడిని లొంగిపోయేలా ఒప్పించాలని ఆయన ఆమెను అభ్యర్థించారు. ఇందుకు హిడ్మా తల్లి కూడా సానుకూలంగా స్పందించి, తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు నిఘా వర్గాలు హిడ్మా కదలికలపై కన్నేసి ఉంచాయి. ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాల నుంచి తీవ్ర ఒత్తిడి పెరగడంతో, హిడ్మాతో సహా పలువురు అగ్రనేతలు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించి ఇక్కడ ఉద్యమాన్ని పునరుద్ధరించాలని చూస్తున్నట్లు తమకు పక్కా సమాచారం అందిందని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. గత రెండు రోజులుగా అందిన నిర్దిష్ట సమాచారం ఆధారంగా ఆపరేషన్ నిర్వహించామని, ఈ క్రమంలోనే ఎదురు కాల్పులు జరిగాయని ఆయన వివరించారు. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి మరికొందరు మావోయిస్టులు తప్పించుకున్నారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, నిబంధనల ప్రకారం పోస్టుమార్టం నిర్వహిస్తామని వెల్లడించారు.

# విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టుల అరెస్ట్

**ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా**

**విజయవాడ, కాకినాడలో 31 మంది మావోయిస్టుల అరెస్ట్**

**ఆటోనగర్‌లో కూలీల వేషంలో తలదాచుకున్న నక్సల్స్**

**ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అగ్రనేతలు కూడా అరెస్ట్ అయినట్టు సమాచారం**


**ఏఓబీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం**

**పక్కా సమాచారంతోనే అరెస్టులు చేసినట్లు వెల్లడించిన ఇంటెలిజెన్స్ చీఫ్**



విజయవాడ, కాకినాడ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు అదనపు డీజీ (ఇంటెలిజెన్స్) మహేశ్ చంద్ర లడ్డా వెల్లడించారు. ఈ పరిణామం రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టించింది. అరెస్ట్ అయిన వారిలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కొందరు ముఖ్య నేతలు కూడా ఉన్నట్లు సమాచారం. విజయవాడ శివారులోని కానూరు న్యూ ఆటోనగర్‌లో ఉన్న నాలుగు అంతస్తుల భవనంలో మావోయిస్టులు ఆశ్రయం పొందుతున్నారని ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన భద్రతా బలగాలు ఆ భవనాన్ని చుట్టుముట్టి తనిఖీలు చేపట్టాయి. ఈ సోదాల్లో ఒకేచోట 27 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశారు. పట్టుబడిన వారిలో ఎక్కువ మంది మహిళలు ఉండటం గమనార్హం. వీరంతా ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన కూలీల ముసుగులో ఎవరికీ అనుమానం రాకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి బృందం ఉన్నట్టు తెలుస్తోంది. విజయవాడ ఆటోనగర్‌లోని ఫ్యాక్టరీలు, టింబర్ డిపోలలో ఛత్తీస్‌గఢ్, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు పెద్ద సంఖ్యలో పనిచేస్తుంటారు. ఇదే అదునుగా భావించిన మావోయిస్టులు, వారిలో కలిసిపోయి ఆశ్రయం పొందారు. కృష్ణా జిల్లా, విజయవాడ, కాకినాడ ప్రాంతాల్లో కలిపి మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు అదనపు డీజీ (ఇంటెలిజెన్స్) మహేశ్ చంద్ర లడ్డా అధికారికంగా ప్రకటించారు. గత నెల రోజులుగా వీరి కదలికలపై నిఘా పెట్టినట్లు ఆయన వెల్లడించారు. తాజాగా ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ)లోని అల్లూరి సీతారామరాజు జిల్లా అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిర్వహించిన ఆపరేషన్‌లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. వీరిలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య రాజే కూడా ఉన్నారు. ఇటీవల వరుస ఎన్‌కౌంటర్లు జరగడం, ఛత్తీస్‌గఢ్‌లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో, అక్కడి నుంచి తప్పించుకున్న మావోయిస్టులు ఏపీలోని అంతర్గత ప్రాంతాల్లోకి ప్రవేశించి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం మావోయిస్టులకు ఆశ్రయం కల్పించిన భవన యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరికి ఎవరు సహకరించారు, ఏవైనా దాడులకు ప్రణాళికలు రచించారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అయితే, వారి నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. గతంలో మావోయిస్టుల కార్యకలాపాలు ఉద్ధృతంగా ఉన్న రోజుల్లో కూడా ఏపీలోని ఒక నగరంలో ఇంత పెద్ద సంఖ్యలో నక్సల్స్‌ను అరెస్ట్ చేయడం ఇదే తొలిసారని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ఘటనతో రాష్ట్ర పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు.

# ఈవీఎంలలో ముందే 25 వేల ఓట్లు ఆరోపణలపై స్పందించిన ఎన్నికల సంఘం




బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్‌కు ముందే ఈవీఎంలలో 25 వేల ఓట్ల చొప్పున ఓట్లు పడ్డాయన్న ఆర్జేడీ సీనియర్ నేత జగదానంద సింగ్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. ఆయన ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపింది. బీహార్ తీర్పు ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించలేదని, ఈవీఎంలలో అవకతవకలు జరిగినందున న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం లేకపోలేదని ఆర్జేడీ సోమవారం పేర్కొంది. పోలింగ్ ప్రారంభానికి ముందే ప్రతి ఈవీఎంలలో 25 వేల ఓట్లు పడ్డాయని, అయినప్పటికీ తాము 25 సీట్లు సాధించామని జగదానంద సింగ్ అన్నారు. ఈ ఆరోపణలపై స్పందించిన ఎన్నికల సంఘం, ఇది సాంకేతికంగా అసాధ్యమని స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియలో అనుసరించిన నిబంధనల ప్రకారం ఇవి తప్పుడు ఆరోపణలని పేర్కొంది. పోలింగ్‌కు ముందు 25 వేల ఓట్లు ఉండటం అనేది అసాధ్యమని తెలిపింది. ఈవీఎంలకు బ్లూటూత్, ఇంటర్నెట్, ఇతర కనెక్షన్లు ఏవీ ఉండవని గుర్తు చేసింది. బయటి నుంచి ఈవీఎంను యాక్సెస్ చేయడం లేదా డిజిటల్ ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని తెలిపింది.పోలింగ్‌కు ముందు ఈవీఎంలలో ప్రతి అభ్యర్థికి సున్నా ఓట్లు కనిపిస్తాయని తెలిపింది. పార్టీల ఏజెంట్ల సమక్షంలోనే మాక్ పోలింగ్ నిర్వహిస్తారని తెలిపింది. ఆ తర్వాత మాక్ పోల్ ఓట్లను కూడా తొలగిస్తారని వెల్లడించింది. ఈవీఎంల పంపిణీ కూడా ర్యాండమ్‌గా ఉంటుందని, కాబట్టి ఏ ఓటింగ్ యంత్రం ఏ పోలింగ్ కేంద్రానికి వెళుతుందో ఎవరూ చెప్పలేరని స్పష్టం చేసింది. పోలింగ్ ప్రక్రియ ప్రతి దశలో పార్టీల ఏజెంట్లు ఉంటారని తెలిపింది. రెండు విడతల్లోనూ ఆర్జేడీ ఒక్కసారి కూడా అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల సంఘం తెలిపింది. జగదానంద్ సింగ్ కూడా ఆధారాలను సమర్పించలేదని వెల్లడించింది. మాక్ పోల్ సర్టిఫికెట్లు, ఫామ్ 17సీ, ఇతర పత్రాలపై ఆర్జేడీ సొంత ఏజెంట్లు సంతకం చేశారని తెలిపింది. కానీ ఇప్పుడు అందుకు విరుద్ధంగా ఆరోపణలు చేసునటు పేర్కొంది.

## దేశానికి పెద్దన్నగా మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి: రేవంత్‌రెడ్డి

ప్రాంతీయ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకమవుతుందని అన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడ మరో కొత్త నగరాన్ని నిర్మించాలని చూస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, మిగతా సమయాల్లో పరస్పరం సహకారంతో అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్రం కృషి చేస్తోందని, ఈ క్రమంలో కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందని అన్నారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. కేంద్రం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని నిర్దేశించుకుందని, అందులో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలని భావిస్తున్నట్లు చెప్పారు. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్రం సహకారం ఉండాలని కోరారు. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించినట్లే తాము తెలంగాణ మోడల్ తీసుకువచ్చామని, కాబట్టి తన రాష్ట్రానికి ఇచ్చిన సహకారం తమకూ ఇవ్వాలని అన్నారు. మోదీ సబర్మతి ప్రక్షాళన చేసినట్లుగా తాము మూసీని చేస్తున్నామని అన్నారు.

# అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోకండి

మావోయిస్టులు అర్బన్ నక్సలైట్లను నమ్మి మోసపోవద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అర్బన్ నక్సలైట్లు పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల పర్యటనకు వచ్చిన ఆయన వేములవాడ ఏరియా ఆసుపత్రికి రూ. 1.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మావోయిస్టులు అర్బన్ నక్సలైట్ల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. వారి మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేక తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టుల చావుకు అర్బన్ నక్సలైట్లు కారణమని అన్నారు. అర్బన్ నక్సలైట్లు దేశద్రోహులని ఆయన మండిపడ్డారు. నక్సలైట్లు ఇప్పటికైనా తుపాకీని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడానికి మరో నాలుగు నెలల గడువు మాత్రమే ఉందని అన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని ఆయన పేర్కొన్నారు.

# ఫిరాయింపు కేసులో వేగం

19, 20 తేదీల్లో తప్పనిసరిగా విచారణకు హాజరవాలని ఆదేశించారు. నోటీసుల ప్రకారం ఈరోజు తెల్లం వెంకట్రావు, డా. సంజయ్‌కుమార్ హాజరుకావాల్సి ఉండగా, రేపు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ విచారణకు పిలవబడ్డారు. సుప్రీంకోర్టు నిర్ణయం తర్వాత స్పీకర్ విచారణను వేగవంతం చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఈ పరిణామాలతో ఫిరాయింపుపై ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. విచారణ తీర్పు రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపవచ్చని వర్గాలు భావిస్తున్నాయి.

# జల సంరక్షణలో తెలంగాణ అగ్రస్థానం

భాగీదారీ కార్యక్రమం కింద దేశాన్ని ఐదు జోన్లుగా విభజించిన కేంద్రం, ప్రతి జోన్‌లో కనీసం 10 వేల రీచార్జీలు, సాగు చెరువుల పునరుద్ధరణ, రూఫ్‌టాప్ వర్షనీటి సంరక్షణ వంటి పనులను లక్ష్యంగా పెట్టింది. ఈ కేటగిరీల్లో అత్యుత్తమ ఎంపికైన వారికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో రూ.1 కోటి, మూడో కేటగిరీలో రూ.25 లక్షల బహుమతులు అందజేశారు. జిల్లాల విభాగంలోని కేటగిరీ-1లో దక్షిణ జోన్ నుంచి ఎంపికైన మూడు స్థానాలన్నీ తెలంగాణ ఖాతాలోకి వెళ్లాయి. ఆదిలాబాద్, నల్లగొండ, మంచిర్యాల జిల్లాలు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రతీ జిల్లాకు రూ.2 కోట్లు చొప్పున బహుమతి లభించింది.

**హైదరాబాద్ జలమండలికి దేశవ్యాప్తంగా రెండో స్థానం**

మునిసిపల్ కార్పొరేషన్ల విభాగంలో జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేసే హైదరాబాద్ జలమండలి రెండో స్థానాన్ని సాధించి రూ.2 కోట్ల పురస్కారాన్ని అందుకుంది. కేటగిరీ%-%2లో వరంగల్, నిర్మల్, జనగామ జిల్లాలు మొదటి స్థానాల్లో నిలిచి చెరో కోటి రూపాయలు పొందాయి. కేటగిరీ%-%3లో భద్రాద్రి కొత్తగూడెం మొదటి ర్యాంకు, మహబూబ్‌నగర్ మూడో ర్యాంకును సాధించాయి. వీటికి చెరో రూ.25 లక్షలు లభించాయి.

**నోడల్ అధికారులకు ప్రత్యేక పురస్కారం**

జిల్లాల స్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన నోడల్ అధికారి పురస్కారం కేంద్ర జల సంఘం అధికారి ఎ. సతీష్‌కు దక్కింది. అదిలాబాద్ నుంచి మహబూబ్‌నగర్ వరకు పలువురు కలెక్టర్లు, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ గుమ్మళ్ల సృజన, హైదరాబాద్ వాటర్ బోర్డు ఎండీ అశోక్ కుమార్ రెడ్డి తదితరులు కూడా రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డులు స్వీకరించారు. ఈ విజయాలు జల సంరక్షణలో తెలంగాణ తీసుకున్న పద్ధతిసముచిత చర్యలకు జాతీయస్థాయి ముద్ర వేస్తూ, ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచాయి.

# ఐబొమ్మ రవి కేసులోకి ఈడీ

**మనీలాండరింగ్ జరిగినట్టు అనుమానం**

**బెట్టింగ్ యాప్స్, క్రిప్టో ద్వారా నిధుల సమీకరణ**

**3.5 కోట్లను ఇప్పటికే ఫ్రీజ్ చేసిన పోలీసులు**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐ-బొమ్మ' కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ కేసులో భారీగా ఆర్థిక అవకతవకలు, మనీలాండరింగ్ జరిగినట్లు అనుమానిస్తున్న ఈడీ, లోతైన దర్యాప్తు చేపట్టేందుకు సమాయత్తమవుతోంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు, ఎఫ్ఐఆర్, దర్యాప్తు నివేదికలను తమకు అందించాలని కోరుతూ ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు. పోలీసుల నుంచి వివరాలు అందిన వెంటనే ఈడీ అధికారులు తమ విచారణను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఐ-బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవికి బెట్టింగ్ యాప్‌ల ప్రకటనల ద్వారా భారీగా నిధులు అందినట్లు గతంలో పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అంతేకాకుండా, ఓ క్రిప్టో వాలెట్ నుంచి రవికి చెందిన ఎన్నారై ఖాతాకు ప్రతి నెలా రూ.15 లక్షలు బదిలీ అయినట్లు కూడా గుర్తించారు. ఈ నేపథ్యంలోనే విదేశీ నిధుల ప్రవాహం, హవాలా లావాదేవీలపై ఈడీ దృష్టి సారించింది. ఇప్పటికే పోలీసులు నిందితుడు రవికి చెందిన బ్యాంకు ఖాతాల్లోని సుమారు రూ.3.5 కోట్లను ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈడీ ఎంట్రీతో నిందితుడి బ్యాంకు ఖాతాల నిర్వహణ, నిధుల మళ్లింపుపై పూర్తి స్థాయిలో విచారణ జరగనుంది.

# సౌదీ రోడ్డు ప్రమాదం మృతదేహాల గుర్తింపుకు డీఎన్ఏ పరీక్షలు తప్పనిసరి

ద్వారానే మృతులను గుర్తించడం సాధ్యమని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు ప్రారంభించింది. డీఎన్ఏ నమూనాలు అందించేందుకు అవసరమైన కుటుంబ సభ్యులను సౌదీకి పంపాలనే నిర్ణయం తీసుకుని సంబంధిత విభాగాలు సమన్వయం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రివర్గ సభ్యుడు అజారుద్దీన్ నేతృత్వంలోని బృందం మంగళవారం మదీనా చేరింది. అక్కడ భారత కాన్సుల్ జనరల్ ఫహాద్ అహ్మద్ ఖాన్ సూరితో వారు సమావేశమై ప్రమాద వివరాలు, బాధితుల గుర్తింపు తీరులు, అవసరమైన అనుమతులు వంటి అంశాలపై చర్చించారు. మృతుల కుటుంబాలకు సౌదీ ప్రభుత్వం అందించే సాధారణ బీమా పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రియాళ్లు ం దాదాపు రూ.23 లక్షలు ం మంజూరు చేయబడతాయి. అయితే దానికి అధికారిక మరణ ధ్రువ??రణ పత్రం తప్పనిసరి. మృతదేహాల గుర్తింపే ఈ ప్రక్రియలో కీలక దశ కావడంతో పరీక్షలు త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఒత్తిడి తెస్తోంది.

**ప్రార్థనల కోసం కుటుంబాల విజ్ఞప్తి**

సౌదీలో మృతి చెందిన వారి ఆత్మశాంతి కోసం మదీనాలోని మసీదులో అధికారిక ప్రార్థనలు జరపాలని మృతుడు నసీరుద్దీన్ బావమరిది మహ్మద్ షాహిద్ కోరారు. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సౌదీ అధికారులతో చర్చించి అనుమతి తీసేందుకు చర్యలు చేపట్టాలని వినతిచేశారు. నసీరుద్దీన్ కుటుంబానికి చెందిన ఏడుగురిని ఇప్పటికే సౌదీకి తరలించినట్లు సమాచారం.బాధిత కుటుంబాల ఆందోళన, గుర్తింపు ప్రక్రియలోని కష్టతర దశలు, విదేశీ ప్రాతినిధ్య సంస్థలతో జరుగుతున్న చర్చలు %ఖశ్రీశ్రీ% కలిసి ఈ ఘటనను మరింత సంక్లిష్టతరం చేస్తున్నాయి. మృతుల గుర్తింపు, అనంతర ప్రక్రియలు పూర్తయ్యే వరకు అధికార యంత్రాంగం సంపూర్ణ మద్దతు అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి**

**మేకార్తి దినపత్రిక నవంబర్19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
దివంగత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, బ్లాక్ కాంగ్రెస్ చేర్యాల అధ్యక్షులు మంజే మల్లేశం అన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని నాగపూరి గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంచి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము రవి, మంజే మల్లేశం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో తండ్రి జవహార్‌లాల్ కలిసి ఇందిరా గాంధీ ఎంతో చురుగ్గా పాల్గొన్నారన్నారు. ప్రధానిగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రూపాయి మూల్యాంకణం, రాజాభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ వంటి అనేక సంచలన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశాభివృద్ధి, సమాజ ప్రగతి సాధ్యపడుతుందన్నారు. భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి



ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో, నల్ల పోచమ్మ ఆలయ చైర్మన్ గూడెపు మహేష్,దానంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాదాసు మల్లేశం,కొల్పుల యాదగిరి, చిరుమల్ల శ్రీనివాస్, జీడాల సురేష్, బుచెల్లి నర్సింహులు, దేవనబోయిన కరుణాకర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధు వరులకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు



**మేకార్తి దినపత్రిక నవంబర్ 19 ముస్తాబాద్**
ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు చెక్కపెల్లి ఆంజనేయులు రమ్య రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన దంపతులకు వివాహ మహోత్సవానికి కేటీఆర్ పంపిన 'ఆత్మీయ' కానుకను.. అందించిన గూడూరు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటాకర్ల ప్రభాకర్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, బి ఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు పొందుర్తి పవన్ కళ్యాణ్. బి ఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి కోడూరి మనీష్, మహేష్, ఆంజనేయులు. వెంకటేష్ నితిన్ మహేష్ ద్వారా అందజేసి శుభాకాంక్షలు తెలిపిన- భారత రాష్ట్రా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలి





**- అర్హులైన మహిళలకు అందజేయాలి**
**- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**
రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి పంపిణీపై బుధవారం హైదరాబాదు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్. సీతక్క, వాకిటి శ్రీహరి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108 వ జయంతి సందర్భంగా రాష్ట్రం లోని దాదాపు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా "మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి" ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పేరిట చీరలను పంపిణీ చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు, అలాగే 18 ఏళ్లు నిండిన ఆడపడుచులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరలు, పట్టణాల్లో 35 లక్షల చీరల చొప్పున మొత్తం దాదాపు కోటి చీరలను పంపిణీ చేస్తామని చెప్పారు. దీనికి తగ్గట్టు అధికారులు తగు కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఈ చీరల వల్ల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి, చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. అధికారులను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. మహిళల అభ్యున్నతి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని సీఎం తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చి వారిని ప్రోత్సహిస్తుందని వివరించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణతో పాటు అనేక రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, వారిని బస్సులకు యజమానులు చేయడానికి అద్దె బస్సులను కేటాయిస్తున్నామని చెప్పారు. 2034 సంవత్సరం నాటికి, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు.

**చీరల పంపిణీకి ప్రణాళిక**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇందిరా మహిళా చీరల పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నియోజకవర్గానికి, మండలానికి, గ్రామానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రం నుంచి అన్ని మండలాలకు చీరలు తరలించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వివరాలు సేకరించి, అర్హులైన మహిళలకు చీరలు ఇవ్వాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, డీపీఓ శర్ఫుద్దీన్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వేములవాడ మున్సిపల్ మేనేజర్ సంపత్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన.జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి.

**- అధైర్య పడకండి**
**- అన్ని విధాలుగా అండగా ఉంటా.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 19 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరులో గ్రామానికి చెందిన శెట్టె భాస్కర్ కుటుంబం వంట గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో గాయాల పాలయి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేరినప్పుడు అక్కడ ఉన్న



వైద్యులతో చర్చించి మెరుగైన వైద్య కోసం సికింద్రాబాద్ గాంధీ అసువత్రి లోని బర్న్ వార్డుకు తరలించిన పిమ్మట గాంధీ ఆసుపత్రి చేరుకొని వారి యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి చికిత్స చేస్తున్న వైద్యులతో చర్చించి క్షతగాత్రులను పరామర్శించారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి.

# ఈనెల 30వ ,తేదీన జరిగే జిల్లా సిఐటియు మహాసభలు విజయవంతం చేయండి.

**సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా యూనియన్ పిలుపు.**



**మే కా ర్తి దినపత్రికరాజన్న సిరిసిల్ల జిల్లాలి .**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం కోరేం గ్రామంలో జిల్లా సిఐటియు మహాసభల కరపత్రం ఈరోజు హ మాలి కార్మికుల ఆధ్వర్యంలో పోస్టరు విడుదల చేయడం జరిగింది. ఈ మహాసభలకు ఈ జిల్లాలో పనిచేస్తున్నటువంటి అన్ని రంగాల శ్రామిక కార్మిక వర్గం కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరుగుతుంది. జిల్లా సిఐటియు మహాసభలకు ఈ జిల్లాలో ఉన్నటువంటి వ్యాపారవేత్తలు, బిజినెస్ దారులు, బిల్డర్లు, రైస్ మిల్ యాజమాన్యాలు, రియల్ ఎస్టేట్ దారులు, మేధావులు, మానవతవాదులు ఈ మహాసభలకు తోడ్పాటు అందించి ఆర్థిక సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది..ఈ కార్యక్రమంలో మేకల ఇస్తారి, మేకల శ్రీను, మేకల మహేందర్, సంబు విలెందర్, పల్ల అశోక్, సేవాళ్ళ రాజేశం, తదితరులు పాల్గొన్నారు..

# భక్తులకు అన్ని వసతులు కల్పించాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- భీమేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాట్లపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, వివిధ శాఖల అధికారులతో సమీక్ష**



**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**
వేములవాడ కు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. భక్తులకు కల్పించాల్సిన వసతులపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా భీమేశ్వర స్వామి ఆలయానికి రోజు ఎందరు భక్తులు వస్తున్నారు? ఏ మొక్కులు చెల్లించుకుంటున్నారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. భీమేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య అనుగుణంగా ఆలయంలో వసతులు కల్పించాలని సూచించారు.
క్యూలైన్లు, వివిధ ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం ముందు ఉన్న రావి చెట్టు వద్ద భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహచారి, ఆలయ ఈఈ రాజేష్, వేములవాడ మున్సిపల్ మేనేజర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# 108 వ ఇందిరా గాంధీ జయంతి ఘనంగా

**మేకార్తి దినపత్రిక నవంబర్ 19 ముస్తాబాద్**
ముస్తాబాద్ మండల కేంద్రములోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పేదల అభ్యుదయం, దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కుమహిళ, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ 108 వ జయంతి సందర్భంగా మహనీయురాలికి ఘనంగా నివాళులర్పించారు
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పుట్టపర్తికి మోదీ స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు

**మేకార్తి దినపత్రిక నవంబర్ 19 ప్రతినిధి**
ఏపీ శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ పుట్టపర్తికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేశ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రశాంతి నిలయానికి చేరుకుని బాబా మందిరాన్ని, మహాసమాధిని దర్శించుకుని నివాళులర్పించారు. కాసేపట్లో బాబా స్మారక నాణెం, స్టాంపులను విడుదల చేస్తారు.



# వైకుంఠ ఏకాదశి పై టీటీడీ బోర్డు కీలక నిర్ణయం

మేకార్తి దినపత్రిక నవంబర్ 19 ప్రతినిధి



డిసెంబర్ 30 నుండి 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సామాన్య భక్తులకు ప్రాధాన్యత మొత్తం 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్య భక్తులకే దర్శనం దీంతో సామాన్య భక్తులకు ఎంతో మేలు మొదటి మూడు రోజులు రూ.300, శ్రీవాణి దర్శనాలు రద్దు జనవరి 2 వ తేది నుండి 8వ తేది వరకు రోజుకు 15వేల రూ.300 దర్శన టిక్కెట్లు, 1000 శ్రీవాణి దర్శన టికెట్లు రెగ్యూలర్ పద్ధతిలో కేటాయింపు మొదటి మూడు రోజులకు ఈ-డిప్ ద్వారా కేటాయింపు నవంబర్ 27 నుండి డిసెంబర్ 01 వ తేది వరకు దర్శన టోకెన్ల రిజిస్ట్రేషన్ కు అవకాశం డిసెంబర్ 2న డిప్ ద్వారా ఎంపికైన వారికి టోకెన్లు కేటాయింపు టీటీడీ వెబ్ సైట్, యాప్, వాట్సాప్ ద్వారా పారదర్శకంగా టోకెన్ల జారీకి రిజిస్ట్రేషన్లకు అవకాశం జనవరి 6,7,8 తేదిల్లో తిరుమల, తిరుపతి స్థానికులకు రోజుకు 5వేల టోకెన్లు కేటాయింపు ఆన్ లైన్ లో ముందు బుక్ చేసుకున్న వారికి ముందు ప్రాతిపదికన టోకెన్లు కేటాయింపు పది రోజుల పాటు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా మిగిలిన అన్ని రకాల ప్రివిలేజ్ దర్శనాలు రద్దు.

# కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఆటో డ్రైవర్లు

మేకార్తి దినపత్రిక నవంబర్ 19 ప్రతినిధి



ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా కట్టిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆటో డ్రైవర్లు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కేటీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

మేకార్తి దినపత్రిక నవంబర్ 19 ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# అపెరల్ పార్క్ లో పరిశ్రమలు సందర్శించిన ఇంచార్జి కలెక్టర్

**- వస్త్ర ఉత్పత్తుల తయారీ పరిశీలన**

మేకార్తి దినపత్రిక, నవంబర్ 19, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి





సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో ఏర్పాటు చేసిన గ్రీన్ నీడిల్, టెక్స్ పోర్ట్ పరిశ్రమలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమల్లో వస్త్ర తయారీ దశలను మొత్తం పరిశీలించారు. ఎక్కడికి ఎగుమతి చేస్తారో వివరాలు తెలుసుకున్నారు.

వాటిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడారు. ఎంత మంది పనిచేస్తున్నారు? ఎక్కడి నుంచి వస్తున్నారు? ఎన్ని గంటలు పని చేస్తారు? ఎంత వేతనం అందుతుంది? ఇక్కడి దాకా ఎలా వస్తారు తదితర అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అపెరల్ పార్క్ లో ఉన్న వీవింగ్ షెడ్లను పరిశీలించారు. ఎంత విస్తీర్ణంలో కట్టారో చేనేత జౌళి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, తహసిల్దార్ మహేష్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మేకార్తి దినపత్రిక నవంబర్ 19 ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామం వద్ద ఆర్టీసీ డ్రైవర్ పై జరిగిన దాడిని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. విధుల్లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగి పై ఉద్దేశ్య పూర్వకంగా దాడి చేయడం హేయమైన చర్య అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లో మాట్లాడారు. ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణికుల కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆర్టీసీ సోదరులపై దాడి ఉపేక్షించేది లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ మనోధైర్యాన్ని ప్రకటించారు.

# చందుర్తి,కోనరావుపేట మండలాల్లో కొనుగోలు కేంద్రాల పరిశీలన

**- కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర**

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

మేకార్తి దినపత్రిక, నవంబర్ 19, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. చందుర్తి మండలం మర్రిగడ్డ, కట్టలింగంపేట, లింగంపేట, సనుగుల, కోనరావుపేట మండలంలోని అజ్మీరా తండా, భూక్యా రెడ్డి తండా, గొల్లపల్లి, గోవిందరావుపేట తండా, జై సేవాలాల్ తండాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు





మేకార్తి దినపత్రిక నవంబర్ 19 ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు,ముదిరాజ్ సంఘ నాయకులు సభ్యులు,మహిళలు,యూత్ సభ్యులు మూకుమ్మడిగా కుటుంబాలతో సహా కాంగ్రెస్ పార్టీలో చేరిన ముదిరాజ్ సంఘా సభ్యులు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు,ముదిరాజ్ సంఘ నాయకులు,యూత్ సభ్యులు,మహిళా సభ్యులు సుమారు 200 మంది బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలంగాణ యూనియన్ కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఢిల్లీ పేలుళ్ల కేసులో కీలక పురోగతి. కారు బాంబు తయారు చేసిన నిందితుడి అరెస్ట్

**- కారు బాంబు తయారు చేసిన జసీర్ బిలాల్ వాని అరెస్ట్**

**- అనంతనాగ్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ**

మేకార్తి దినపత్రిక నవంబర్ 19 ప్రతినిధి



ఆత్మాహుతి బాంబర్‌కు బాంబు ఇచ్చింది ఇతడేనని వెల్లడి ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) మరో కీలక పురోగతి సాధించింది. ఈ కేసుకు సంబంధించి కారు బాంబును తయారు చేసిన కీలక నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ప్రకటించింది. అనంతనాగ్‌లో జసీర్ బిలాల్ వాని అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు. ఆత్మాహుతి బాంబర్ ఉమర్‌కు కారు బాంబును అందించింది బిలాలేనని అధికారులు తెలిపారు. అంతేకాకుండా, డ్రోన్లు, రాకెట్ల ద్వారా కూడా దాడులకు జసీర్ బిలాల్ కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. ఇదే కేసులో ఆత్మాహుతి దాడికి కుట్ర పన్నిన అమీర్ రషీద్ అలీని ఆదివారం ఎన్ఐఏ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పేలుడుకు ఉపయోగించిన కారు అమీర్ పేరు మీదే రిజిస్టర్ అయి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నవంబర్ 10న జరిగిన ఈ పేలుడు ఘటనపై ఎన్ఐఏ లోతైన దర్యాప్తు కొన

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన కొమ్మూరి ప్రతాపరెడ్డి.

మేకార్తి దినపత్రిక నవంబర్ 19
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఘన విజయాన్ని సాధించిన ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ని జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి యూసుఫ్‌గూడాలోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయం అంటే కేవలం ఓటు కాదుప్రజల హృదయంలో వేసిన ముద్ర. జూబ్లీహిల్స్ ప్రజలు చూపిన విశ్వాసం, తెలంగాణలో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనం అయిందన్నారు.

# హుజురాబాద్ తరలి వెళ్లిన బిజెపి నాయకులు

మేకార్తి దినపత్రిక, నవంబర్ 19, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి




కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షుల మహా సమ్మేళనం కు మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో తరలి వెళ్లడం జరిగింది. దేవసాని కృష్ణ పత్తి స్వామి రాజ్ మల్లేశం యాదవ్ చంద్రం యాదవ్ జంగిటి రమేష్ శ్రీనివాస్ గౌడ్ షీల రాజు పూలియా నాయక్ శ్రీనివాస చారి నర్సింలు రాజు నాయకులు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 06 మందికి 60,500/- రూపాయల జరిమానా.

మేకార్తి దినపత్రిక నవంబర్19
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 06 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి వి. తరణి ముందు హాజరుపరచగా విచారణ చేసి 06 మందికి 60,500/- రూపాయల జరిమాన వేయడం జరిగినది.

# మద్యం సేవించి వాహనము నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష.

మేకార్తి దినపత్రిక నవంబర్ 19



సిద్ధిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలోనీ చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, పుల్లూరి మల్లయ్య అను వ్యక్తి మద్యం సేవించి వాహనము నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి వి. తరణి ముందు హాజరుపరచగా విచారణ చేసి రెండు రోజుల జైలు శిక్ష విధించడమైనది.

# యడ్లపాడులో పోలీసుల దుశ్చర్యలపై చర్యలు తీసుకోవాలి

- పోలీసుల విచక్షణ రహిత దాడిలో వడ్డెరలకు గాయాలు
- జాతీయ వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ నేతృత్వంలో స్టేషన్ ముట్టడి



**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
హైదరాబాద్, నవంబర్ 17: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు మండలంలో ఆదివారం చోటుచేసుకున్న ఉద్రిక్తత తీవ్ర ఆందోళనకు దారితీసింది. స్థానికంగా రెండు సామాజిక వర్గాల మధ్య నెలకొన్న గొడవ నేపథ్యంలో యడ్లపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన వడ్డెర ప్రజలు సుమారు 50 మందిపై పోలీసులు ఎలాంటి హెచ్చరిక లేకుండా విచక్షణ రహితంగా దాడికి దిగినట్లు ప్రత్యక్ష సాక్షులు ఆరోపిస్తున్నారు. లాఠీచార్జ్ రూపంలో జరిగిన ఈ దాడిలో పలువురు తీవ్రంగా గాయపడటమే కాకుండా, లాఠీలు విరిగేలా కొట్టడంతో స్పృహ తప్పి కొంతమంది నేలపై పడిపోయినా కూడా ఆపకుండా దాడి చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన సమాచారం హైదరాబాదులో ఉన్న జాతీయ అధ్యక్షులు వడ్డెర సంఘం పీట్ల శ్రీధర్ వరకు చేరగానే ఆయన అత్యవసరంగా స్పందించారు. వెంటనే సుమారు 100 మంది వడ్డెర నాయకులతో కలిసి అర్ధరాత్రి వేళ హుటాహుటిన యడ్లపాడు బయలుదేరి ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. స్టేషన్ ఎదుట భారీ సంఖ్యలో జాతీయ, రాష్ట్ర నాయకులు గుమికూడడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా పీట్ల శ్రీధర్, వల్లేపు శివకుమార్ లు మాట్లాడుతూ "పోలీసులు ప్రజల రక్షకులు కానీ, వడ్డెరలపై ఇలా దాడి చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. బాధ్యులైన కానిస్టేబుళ్లను వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని హెచ్చరించారు. పీట్ల శ్రీధర్ తో పాటు వచ్చిన జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లపు శివకుమార్, పీట్ల మల్లేష్, జాతీయ నాయకులు, రాష్ట్ర స్థాయి నాయకులు, స్థానిక వడ్డెర ప్రతినిధులు కలిసి యడ్లపాడు ఎస్సై రామకృష్ణకు అధికారికంగా ఫిర్యాదు అందజేశారు. మొత్తం సంఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు చేసి, గాయపడిన వడ్డెరలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు కూడా సంఘటన పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు లాఠీలు ఝళిపించిన తీరు, అనవసరంగా దాడికి దిగిన తీరు సోషల్ మీడియాలో వీడియోల రూపంలో వైరల్ అవ్వడంతో ఈ ఘటనపై తీవ్రమైన చర్చ నెలకొంది. యడ్లపాడు పోలీసుల దౌర్జన్యంపై రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, ఈ కేసు సుమోటోగా తీసుకుని, పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల దేశంలో నలుమూలల నుంచి వడ్డెర సమాజాన్ని ఏకం చేసి ఉద్యమం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, వడ్డెర సంఘం సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది.... విజయ్ కుమార్

- గజ్వేల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు గా మిందె నరేష్ నియామకం.



**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
గజ్వేల్ లోని తన పార్టీ కార్యాలయంలో నరేష్ కు నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని, కొద్దిగ ఓపికతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం గజ్వేల్ లోని పార్టీ కార్యాలయం లో రాజిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మిందె నరేష్ కి కి నియామక పత్రం అందజేశారు. ఇట్టి నియామక పత్రాన్ని టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, గజ్వేల్ మాజీ ఎంపీపీ నాయిని యాదగిరి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి గార్ల చేతులమీదుగా ఎందుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన నరేష్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సంతోషంగా స్వీకరికరిస్తున్నానని ఇట్టి నియామకానికి సహకరించిన టీపీసీసీ రాష్ట్ర ఎస్ సి సెల్ అధ్యక్షులు నాగరి గారి ప్రీతం కి, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి కి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి, సీనియర్ నాయకులు మైనం పల్లి హనుమంత్ రావు కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి గోపాల్ రావు, తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్, విష్ణు వర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ క్యాసారం బాబా, వేణుగోపాల్, పంజాల రాజు, మిందె రాజు మరియూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటిని సందర్శించిన తహసిల్దార్



**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
కొండపాక మండల పరిధిలోని కొండపాక గ్రామానికి చెందిన గడీల బాలవ్వ ఇందిరమ్మ ఇల్లును పూర్తిచేసిన సందర్భంగా కొండపాక మండలంలోని ఎంపీడీవో , తాసిల్దార్,మండల ఏఈ శిల్ప, గ్రామ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ పట్టా పరుశు రాములు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటిని పూర్తి చేసిన లబ్ధిదారులగు గడీల బాలావ్వ ఇంటిని సందర్శించడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలోని ఇందిరమ్మ మోడల్ హౌస్ ను సందర్శించిన తర్వాత మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అతి తక్కువ కాలంలో బహు బలహీన వర్గాల ప్రజలందరికీ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంలో కాంగ్రెస్ కీలకపాత్ర వహించారు. మంజూరు చేయడంతో పాటు పర్యవేక్షణలో ఉండి నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తుంది. ఇప్పటికే మండలంలోని అనేక గ్రామాల్లో మొదటి దశలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి దశకు వచ్చాయి. పూర్తయిన ప్రతి ఇంటికి బిల్లులు వెంటనే అందించడం జరిగింది. ఇండ్లు మంజూరైన వారు ఇంటి నిర్మాణంలో కీలకపాత్ర వహించడంతో పాటు వాళ్ళు చాలా సంతోషంగా ఆనందంగా ఉంటూ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. పార్టీలకతీతంగా పేదల కోసమే మంజూరు పార్టీల కతీతంగా పేదల సంక్షేమ కోసమే పనిచేసే ప్రభుత్వం అని కొనియడం జరిగింది. పూర్తయిన ఇల్లును పరిశీలించి చూశాక లబ్ధిదారి కళ్ళల్లో ఆనందం కలిగిందని వాపోయారు. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా అది పూర్తిస్థాయిలో అర్హులకు అదే విధంగా ప్రయత్నం చేస్తున్నామని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం, గజవెల్లి సుదర్శన్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సాయిబాబా, ఎంపిటిసి అంజయ్య, మాజీ ఎంపీపీ కనక రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సిద్దులు,పంభాల సురేందర్, ఎ ఎం సి డైరెక్టర్ రాజు, అడ్వకేట్ రాజు, అడ్వేట్ శ్రీకాంత్, రేపాక స్వామి తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# ఆదేశాలు పట్టించుకోని ఆర్డీవో పై ప్రధాన న్యాయమూర్తి సీరియస్

- కోర్టు ఆదేశాలతో తొర్రూరు ఆర్డిఓ కార్యాలయం జప్తు





**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలానికి చెందిన రైతులు సాదు ధర్మారెడ్డి, కోరిపల్లి శ్రీనివాస్ రెడ్డి, కోరిపెల్లి వెంకన్న లు తమ భూభాగాల గుండా వెళ్లిన ఎస్సారెస్పీ కాల్వ కారణంగా పూర్తి నష్టపరిహారం అందలేదన్న కారణంతో 2000ు సంవత్సరం నుండి న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ కేసును 2024లో విచారించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ, ముగ్గురు రైతులకు తగిన పరిహారం చెల్లించాలని తొర్రూరు ఆర్డీవోకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆదేశాలను హైకోర్టులో సవాల్ చేసినప్పటికీ, జిల్లా కోర్టు నిర్ణయాన్ని అమలు చేయకుండ ఆర్డిఓ తాత్సారం ప్రదర్శించినట్లు కోర్టు అభిప్రాయపడింది. కోర్టు ఆదేశాల అమలులో నిర్లక్ష్యం చూపిన నేపథ్యంలో, ప్రధాన న్యాయమూర్తి తొర్రూరు ఆర్డీవో కార్యాలయాన్ని జప్తు చేయాలని ఆదేశిస్తూ కీలక తీర్పు ఇచ్చారు. కోర్టు అధికారుల సమక్షంలో ఆఫీసు బీరువాలు, కంప్యూటర్లు, కుర్చీలు, పత్రాలు సహా వివిధ సామాగ్రిని ప్రైవేట్ వాహనంలో బయటికితరలించారు. ఈ ఘటనతో కార్యాలయంలో హడావిడి చోటుచేసుకోగా, జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రైతుల నష్టపరిహార కేసులో వెలుగులోకి వచ్చిన ఈ పరిణామం, అధికారుల నిర్లక్ష్యం ఎంతదూరం వెళుతుందో మరోసారి చూపించింది అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ

- అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ సున్నం లలిత



**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
అశ్వరావుపేట మండలంలోని మద్ది కొండ గ్రామంలో మోడియం సీతారాముల అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్ని వారి ఆశీస్సులు తీసుకున్న అశ్వరావుపేట నియోజకవర్గం, బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ శ్రీమతి సున్నం లలిత. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# నేడే బీఆర్ఎస్ ర్యాలీ

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి ఆధ్వర్యంలో



**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
ములకలపల్లి మండలం అంతా గుంతలమయంగా మారిన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ర్యాలీని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ ఆదేశాల మేరకు ములకలపల్లి బస్టాండ్ సెంటర్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకూ ప్రదర్శనగా వెళ్లి, ఎంపీడీఓకు వినతిపత్రం అందజేచున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని తెలిపారు.

# అహ్మదీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం



**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం 9:34 గంటలకు శిబిరం చేరుకున్న కలెక్టర్, బాధ్యత వహించాల్సిన సిబ్బంది దాదాపు అందరూ డ్యూటీలో లేకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో ప్రస్తుతమున్నవారిలో ఎచ్ ఈ ఓ సత్యనారాయణ రెడ్డి, ఆయమ్మ మాత్రమే ఉండగా, మెడికల్ ఆఫీసర్‌తో సహా మిగతా సిబ్బంది పూర్తిగా గైర్హాజరు కావడం కలెక్టర్‌ను ఆగ్రహానికి గురిచేసింది. కలెక్టర్ వెంటనే అటెండ్ రిజిస్టర్‌ను పరిశీలించి గైర్హాజరు సిబ్బంది పేర్లను నమోదు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, సమయానికి డ్యూటీకి రాని తీరును తీవ్రంగా పరిగణిస్తూ, ఒక రోజు జీతం కోత విధించాలని డీఎం%డ%హెచ్‌ఓకి ఫోన్ ద్వారా ఆదేశించారు. అలాగే, ఆరోగ్య వ్యవస్థలో నిర్లక్ష్యానికి తావుండదని, తదుపరి ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని అధికారి స్పష్టం చేసినట్లు తెలిసింది. కలెక్టర్ తనిఖీ కారణంగా వైద్య సిబ్బందిలో కలకలం రేగినట్లు సమాచారం.

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం ఐటీడీఏ క్రీడా పోటీల్లో : ఎమ్మెల్యే జారే



**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
ఉమ్మడి ఖమ్మం ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర క్రీడా పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలసి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గిరిజన పిల్లలు ఎంతో ప్రతిభావంతులన్నారు. పట్టుదల ఉంటే ఏ రంగంలో అయినా ముందుకు వెళ్లగలరన్నారు. ఈ క్రీడా పోటీలు మీరు మీ ప్రతిభను చూపించి మంచి అవకాశాలు కల్పించుకోవాలన్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సాహం అందిస్తోందని పాఠశాలలలో మౌలిక సదుపాయాలు క్రీడా సామగ్రి శిక్షణ వంటి విషయాలపై మరింత దృష్టి పెట్టనున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్, అచ్చరి, ఆటలలో పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహూల్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, క్రీడా అధికారులు, పాఠశాల అధ్యాపకులు, ఐటీడీఏ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రముఖ సంఘ సేవకులు యువజన అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ గారిని సన్మానం చేసిన సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
సిద్దిపేట జిల్లా కేంద్రంలో విపంచి కళ నిలయం లో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా దినోత్సవాలు 2025- 26 ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయ కుమార్ హాజరైనారు యువతను విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు సమావేశానికి హాజరైన ప్రముఖ సంఘ సేవకులు యువజన అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ గత రెండు దశాబ్దాలుగా యువజన సంఘాలు కార్యక్రమాలు బాలల హక్కుల కోసం నిరంతరంగా పనిచేస్తున్న సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ శాలువాతో సన్మానం చేసి మెమొంటోను బహుకరించారు ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు యువజన అవార్డు వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ నేటి యువత సమాజ శ్రేయస్ కోసం పనిచేయాలని పేర్కొన్నారు నేను బాలల హక్కుల కోసం యువజన కార్యక్రమాలు గత 20 సంవత్సరాలుగా సమాజానికి ఎంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు కాబట్టి నాకు ఈ రోజు సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్




గారితో సన్మానం చేయడం ఎంతో ఆనంద దాయకం మరియు మరువరాని రోజుగా గుర్తుండిపోతుందని ఆయన తెలిపారు దేశం నాకేమిచ్చిందనే కాకుండా దేశానికి నేనేం చేయాలనే తపన యువతలో ఉండాలని ఆయన పేర్కొన్నారు సామాజిక సేవా రంగానికి యువత సమయాన్ని ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు సిపి విజయ్ కుమార్ చేతుల మీదుగా సన్మానం కావడం నాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని ఆయన అన్నారు రానున్న రోజుల్లో సామాజికహిత కార్యక్రమాలు ఎన్నో చేపట్టబోతామని ఆయన పేర్కొన్నారు నాకు ఈ సన్మానం చేసిన సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ కి జిల్లా యువజన మరియు క్రీడా జిల్లా అధికారి జంగపల్లి వెంకట నరసయ్య గారికి కృతజ్ఞతలు తెలియజేశారు

# గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే జారె..

**– విద్యార్థుల సంక్షేమంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు.**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
ములకలపల్లి మండలం.. కమలాపురం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆకస్మికంగా సందర్శించి హాస్టల్ నిర్వహణలో ఉన్న నిర్లక్ష్యం, అనియమాలపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులు తినే భోజనం



నాణ్యత నుండి హాస్టల్ పరిశుభ్రత వరకు పలు అంశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే, మెనూ ప్రకారం ఆహారం ఇవ్వకపోవడం, రిజిస్టర్ రికార్డుల్లో లోపాలు ఉండడం వంటి విషయాలను గుర్తించారు. విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. అధికారులకు ఇది చివరి అవకాశం అని పద్ధతి మార్చుకోకపోతే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. నాసిరకం కూరగాయలు, పాడైన సరుకులు వాడితే సంబంధిత వారిపై చర్యలు తప్పవని తెలిపారు. పాఠశాల సందర్శనలో పరిసరాలు పాడుబడ్డ స్థితిలో ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, ప్రతిరోజూ పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని చదవాలి – ఎమ్మెల్యే జారె.
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదవాలని ,ప్రభుత్వం మీ అభివృద్ధికోసం ఎంతో ఖర్చు చేస్తుందని ,ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, విద్యార్థుల భవిష్యత్తుకోసం సౌకర్యాలకు నిరంతరం పర్యవేక్షణ చేస్తానన్నారు. పాఠశాలల్లో క్రమశిక్షణ, నాణ్యతను తీసుకురావడానికి అకస్మిక తనిఖీలు ఇంకా చేపడతామని తెలిపారు.

# లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో అక్రమ పద్ధతులు

**– చర్యలు తీసుకోవాలంటున్న రైతు సంఘం**
**– తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
వరంగల్ నగరం లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్లో జరుగుతున్న అక్రమ ఆచారాలను వెంటనే అరికట్టాలని, రైతులకు సరైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో



అదనపు కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎన్నో నెలలు శ్రమించి పండించిన కూరగాయలను మార్కెట్లో కొంతమంది వ్యాపారులు ఇష్టారాజ్యంగా తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ బైలాకు విరుద్ధంగా టెండర్ విధానాన్ని వ్యాపారులే స్వయంగా అమలు చేస్తూ, రైతులను నష్టపరుస్తున్నారని తెలిపారు. దీనివల్ల మార్కెట్‌కు రావలసిన ఆదాయం, రైతులకు అందాల్సిన లాభం కుదేలవుతోందని అన్నారు. 2023లో ఈ అంశంపై సంఘం పోరాటం చేయడంతో టెండర్లు రద్దయ్యాయని, అయితే ఇటీవలి కాలంలో మళ్లీ అదే పద్ధతి పునరావృతమవుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ వ్యవహారంలో కొంతమంది మార్కెట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

**తక్షణం అమలు చేయాల్సిన డిమాండ్లు:**
1. టెండర్ విధానాన్ని అనుసరించిన వ్యాపారుల లైసెన్సులను రద్దు చేయాలి.
2. టెండర్ ద్వారా సేకరించిన లక్షల రూపాయలను మార్కెట్ కార్యాలయంలో జమ చేయాలి.
3. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
4. రైతులు తమ పంటలను స్వేచ్ఛగా అమ్ముకొనేలా అనుకూలమైన వాతావరణం కల్పించాలి.

# వేధింపులు తట్టుకోలేక.. గర్భిణి ఆత్మహత్య

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**




గణపురంబుద్ధారంలో ఇవాళ దారుణ విషాదం చోటుచేసుకుంది. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలానికి చెందిన మౌనిక (23) రెండేళ్ల క్రితం ఇక్కడి యువకుడు ప్రశాంత్ వివాహమైంది. అదనపు కట్నం కోసం భర్త కుటుంబ సభ్యులు నిరంతరం వేధిస్తుండటంతో, 7 నెలల గర్భిణిగా ఉన్న మౌనిక వేధింపులు తట్టుకోలేక ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గంభీరావుపేట పాక్స్‌లో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు....

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) కార్యాలయంలో మంగళవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. సంఘం చైర్మన్ కొండూరి రవీందర్ రావు



అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సహకార అధికారి (డీసీవో) రామకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో అందరూ కలిసి సహకార ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, మాట్లాడుతూ"సహకార సంఘంలో సభ్యులే యజమానులు. ప్రస్తుతం 1,518 మంది సభ్యులకు ఈ ఏడాది రూ.14 కోట్ల పంట రుణాలు, విద్యా రుణాలతో పాటు వివిధ రకాల రుణాలు అందించాం. ప్రతి సంవత్సరం రైతులకు వాటా డివిడెండ్ కూడా అందజేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంఘాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయి" అని తెలిపారు

# బిసిలకు 42% రిజర్వేషన్‌తో సర్పంచ్ ఎన్నికలు చట్టపరంగా నిర్వహించాలి

**– బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామి గౌడ్**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లేపల్లి స్వామి గౌడ్ మాట్లాడారు. పార్టీ పరంగా కాకుండా చట్ట పరంగానే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లతో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వామి గౌడ్



మాట్లాడుతూ, ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తూ పార్టీ పరంగా రిజర్వేషన్లను అమలు చేయాలనుకుంటే, బీహార్ ఎన్నికల్లో పట్టిన గతి తెలంగాణలో కూడా పడుతుందనే ప్రమాదం ఉందని హెచ్చరించారు. త్వరలోనే బిసి విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో సర్పంచ్ ఎన్నికలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని స్వామి గౌడ్ తెలిపారు. కామారెడ్డిలో ఇచ్చిన బిసి డిక్లరేషన్‌లో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ చేసిన హామీ వలననే పార్టీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ హామీ అమలులో ప్రభుత్వం వెనుకడుగు వేయకూడదని సూచించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని పార్టీలతో అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి బిసి రిజర్వేషన్ల విషయాన్ని వివరించాలని స్వామి గౌడ్ సూచించారు. ఒకవేళ అపాయింట్‌మెంట్ లభించకపోతే, లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రైవేట్ బిసి బిల్లు ప్రవేశపెట్టాలన్నారు.

# ప్రజల గోడు పట్టని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం.

**– ఎర్రజెండాలు ఏకం కావాలి.**
**– సిపిఐ 100 ఏళ్ల బస్సు యాత్రలో సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి.**
**– పెట్టుబడి దారులకు దోచి పెడుతున్నా మోడీ ప్రభుత్వం.**
**– సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు ధ్వజం.**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
దేశ సంపద నంత బడా వ్యాపారులకు కట్టబెట్టి భారతదేశ ప్రజలపై పన్నుల భారం మోపి అదాని,అంబానీ కార్పోరేట్ కంపెనీల పెట్టుబడి దారులకు దోచి పెడుతున్నారని బిజెపి ప్రభుత్వ పనితీరుపై చాడ వెంకటరెడ్డి ధ్వజమెత్తారు.




సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ
ఈ నెల 15న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ లో ప్రారంభమైన సిపిఐ 100 ఏళ్ల సందర్భంగా 3 బస్ జాతల ద్వారా
తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలైన కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల,పెద్దపెల్లి, జగిత్యాల,రాజన్నా సిరిసిల్ల, కరీంనగర్, తిరుగుతు మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు బస్ యాత్ర వచ్చిన సందర్భంగా మల్లే చెట్టు చౌరస్తా మీదుగా సాగిన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తాలో పలికారు. అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ
భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని బ్రిటిష్ వారి నుండి మన దేశం విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు చేస్తున్నందుకే ఆనాడు సిపిఐ పార్టీని నిషేధం విధించారని అయినప్పటికీ కాన్పూర్, మీరట్, పెషావర్ అనేక కుట్ర కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధించిన అధికారం పదవులు ఉన్న లేకున్నా ప్రజల కోసం అలుపేరుగని పోరాటాలు చేస్తున్నాపార్టీ సిపిఐ ఒక్కటేనని బిజెపి ప్రభుత్వం మావోయిస్టు నాయకులపై కక్షపూరితంగా వ్యవహరిస్తు ఆపరేషన్ ఖగార్ పేరుతో అడవులను జిల్లేడ పడుతు మావోయిస్టులు కాల్పుల విరమణ ప్రకటించినప్పటికి ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టు నేతలను బుటకపు ఎన్కౌంటర్ చేసి చంపడం బిజెపి ప్రభుత్వానికి తగదని
చాడ వెంకటరెడ్డి అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ 2014లో బిజెపి ప్రభుత్వ ప్రతి కుటుంబానికి 15 లక్షాలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు చెస్తామని ధరలు తగ్గించి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాయా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువులపై అధిక ధరలను పెంచి ప్రభుత్వం రంగం సంస్థలైన ఎల్ఐసి బ్యాంకులు టెలికాం గనులు చివరికి రక్షణా రంగం పరిశ్రమలను సైతం ప్రయివేటు కట్టబెట్టిన బిజెపి ప్రభుత్వ పనితీరుపై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాల మూలంగా సంపన్నులు మరింత సుసంపన్నులై పేదలు మరింత పేదలుగా మారుతున్నారని పేదల రాజ్యం కోసం డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ 100 ఏళ్ల సందర్భంగా ఎర్రజెండా పార్టీలు ఏకమై దేశంలో ఎర్రకోటపై ఎర్రజెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : భరోసా సెంటర్ ఎస్సై చల్లా అరుణ

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**
భరోసా సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలు,పోక్సో చట్టం,సోషల్ మీడియా/మొబైల్ ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు,పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తదితర అంశాలపై



ప్రాముఖ్యతను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ డి ఓ సి నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భరోసా సెంటర్ ఎస్సై అరుణ వివరించారు. అదేవిధంగా భరోసా బృందానికి చెందిన కో-ఆర్డినేటర్ రేణుక,లీగల్ సపోర్ట్ పర్సన్ శిరీష సభ్యులు అంబికా,రమాదేవి,మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ సంధ్యారాణి, రిసెప్షనిస్ట్ అనూష లు తమ తమ బాధ్యతలు వారు అందిస్తున్న సేవల గురించి వివరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య అధికారి డా.ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అనూరాధ,మహిళ,శిశు,వయోవృద్ధుల సంక్షేమ శాఖాధికారులు మరియు సిబ్బంది,సఖి సిబ్బంది,మహిళా సాధికరికత కేంద్రం సిబ్బంది,ఆశా వర్కర్లు,మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు,మొత్తం 250 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అద్వానంగా మారిన మురికి కాలువలు..

**–పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 19,**



కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామంలో ఒకటో వార్డ్ నెంబర్ లో మురుగు కాలువలు అధ్వాన0గ మారయి, చెత్తచెదరం పేరుకుపోయి, మురుగు నిలుస్తూటడంతో దుర్వాసన వ్యాపించి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, దోమల బెడద అధికమవుతుందని వార్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాలువలు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు కోరుతున్నారు.

మేకర్తి దినపత్రిక

20-11-2025

# బన్నీతో బాలీవుడ్ హీరో... ఇక బాక్సాఫీస్ తగలబడిపోద్ది



ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో ప్రస్తుతం టాప్ నిర్మాణ సంస్థల్లో ఒకటి హొంబలే ఫిల్మ్స్. ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో ప్రస్తుతం టాప్ నిర్మాణ సంస్థల్లో ఒకటి హొంబలే ఫిల్మ్స్. కేజీఎఫ్ సినిమాలు, సలార్, తాజాగా మహావతార నరసింహ సినిమాలు ఈ నిర్మాణ సంస్థ నుంచే వచ్చి భారీ హిట్లు కొట్టాయి. దీంతో శాండల్‌వుడ్ లో హొంబలే సంస్థకు ఓ క్యాలిబర్ క్రియేట్ అయ్యింది. అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ తోనూ ఫ్యూచర్ లో ఇంకో రెండు సినిమాలు చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. తాజాగా మరోవార్త సంచనలం సృష్టిస్తుంది. ఈ నిర్మాణ సంస్థ బాలీవుడ్ కింగ్ షారుఖ్ ఖాన్, దక్షిణ భారత ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ కాంబోలో మల్టీ స్టారర్ మూవీ ప్లాన్ చేస్తున్నట్లు కన్నడ ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం సాగుతుంది. అలాగే ఈ సినిమాకు సెన్సేషనల్ డైరెక్టర్, కేజీఎఫ్, సలార్ ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించనున్నారని టాక్ వినిపిస్తుంది. ఈ కాంబోలో ఈ ప్రాజెక్ట్ పాన్‌ఇండియా స్థాయిని మించి తెరకెక్కనుందని టాక్. ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఈ సినిమా బాక్సాఫీస్ ను షేక్ చేస్తుందని అంటున్నారు. అందుకే హొంబలే ఫిల్మ్స్ ఇప్పటికే ఈ కాంబోను ఒప్పించే పనిలో పడిందట. ఈ ప్రాజెక్ట్ పై చర్చలు కూడా ప్రారంభించినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఇప్పటికే బన్నీ, షారుఖ్ దృష్టికి తీసుకెళ్లాయని సమాచారం. ప్రశాంత్ నీల్ పవర్ ఫుల్ దర్శకత్వంలో ఈ సినిమా యాక్షన్ సీక్వెన్స్ గా తెరకెక్కుతుందని, అలాగే ఇది భారతీయ సినీ ఇండస్ట్రీలో కొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కానీ, ఇంతటి భారీ కాస్ట్ ఉన్న ప్రాజెక్ట్ ఊహించుకుంటేనే ఫ్యాన్స్ కు గూస్ బంప్స్ వస్తున్నాయి. కానీ ఒకవేళ ఈ సినిమా గానీ ఓకే అయితే మాత్రం ఈ డికేడ్ లోనే భారీ యాక్షన్ సినిమా అయ్యే ఛాన్స్ ఉంది. మరోవైపు, ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఇది సన్ పిక్చర్స్ పై రూపొందుతుంది. ఈ సినిమా ఇంటర్నేషనల్ లెవెల్ లో తెరకెక్కిస్తున్నారు. దీపికా పదుకొణే హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే షారుఖ్ కింగ్ సినిమాతో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయన జాతీయ ఉత్తమ నటుడు అవార్డు కూడా గెలుచుక్నురు. జవాన్ సినిమాలో నటనకుగానూ షారుఖ్ కు ఈ పురస్కారం దక్కింది.

# శృతిమించితే తప్పదు శిక్ష.. ఆసక్తి పెంచుతున్న ప్రియాంక కొత్త పోస్ట్!



ఒకప్పుడు బాలీవుడ్ లో సినిమాలు చేసి.. ఆ తర్వాత హాలీవుడ్ లో వరుస సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ గ్లోబల్ స్టార్ గా పేరు సొంతం చేసుకుంది ప్రియాంక చోప్రా. ఈమధ్య మళ్లీ ఇండియాలో కూడా సత్తా చాటడానికి సిద్ధమైంది.. అందులో భాగంగానే సౌత్ లో అందులోనూ తెలుగులో ఒక పాన్ ఇండియా సినిమా చేస్తోంది. అదే ఎస్ఎస్ఎంబి 29. రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో వస్తున్న ఈ ఎస్ఎస్ఎంబి 29 మూవీలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తోంది. అలాగే ఇందులో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా రాబోతున్న ఈ సినిమాలో తన పార్ట్ లో కొంత భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈమె.. ఇప్పుడు మరొకసారి ఇండియాలో అడుగు పెట్టింది. మిగిలిన షూటింగ్ కోసం ఇండియాలో అడుగుపెట్టిన ప్రియాంక చోప్రా.. తన కూతురితో ఇండియాకి చేరుకున్నట్టు ఫోటోలను ఇంస్టాగ్రామ్ ద్వారా పంచుకుంది..ఇదిలా ఉండగా.. ఈ సినిమా ప్రారంభం అయినప్పటి నుండి ప్రియాంక చోప్రా ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. అందులో భాగంగానే.. రీసెంట్ గా ప్రియాంక చోప్రా తన సోషల్ మీడియా ఖాతాలో పెట్టిన ఒక మిస్టీరియస్ పోస్ట్ అందరిలో కొత్త అనుమానాలు రేకెత్తిస్తోంది. మరి ఇంతకీ ప్రియాంక చోప్రా పెట్టిన ఆ పోస్టులో ఏముంది అనేది చూస్తే..'నేను అందరిపై ప్రేమతోనే ఉంటాను. అందర్నీ అర్థం చేసుకుంటాను. కానీ నన్ను ఎవరైనా అగౌరవ పరిస్తే వారితో నా రిలేషన్ ని కట్ చేసుకుంటాను.. వారిని దూరం చేసుకోవడానికి రెండు సార్లు ఆలోచించను. అలాంటి వారిని దూరం పెట్టడంలో నాకు ఎలాంటి సమస్య లేదు.. శృతిమించితే శిక్ష తప్పదు " అంటూ పెట్టింది. అంతేకాకుండా ఆ నోట్ తో పాటు "లాల్.. ఇంకెవరైనా సంబంధం కలిగి ఉన్నారా" అనే క్యాప్షన్ కూడా జోడించింది.అయితే ప్రియాంక చోప్రా పెట్టిన పోస్ట్ క్షణాల్లో వైరల్ అవ్వడంతో చాలామంది నెటిజన్లు ఇదేంటి ప్రియాంక చోప్రా ఇలాంటి పోస్ట్ పెట్టింది. ఆమె తన వ్యక్తిగత జీవితంలో ఏమైనా సమస్యలు ఎదుర్కొంటోందా? భర్తతో సమస్యలా? లేకపోతే తన ప్రొఫెషనల్ లైఫ్ లో ఎవరితోనైనా సమస్యలు ఎదుర్కొంటోందా? అనే అనుమానం ఈ పోస్ట్ చూసిన చాలా మందిలో కలుగుతోంది. అయితే ప్రియాంక చోప్రా ఇంతటితో ఆగకుండా మరో పోస్ట్ కూడా పెట్టింది. అదేంటంటే.."తిరుగుబోతు కంటే ఒక బిచ్చగాడు ఎంతో బెటర్" అన్నట్లుగా పెట్టింది. అయితే ప్రియాంక పెట్టిన ఈ పోస్టులన్నీ చూస్తూ ఉంటే మాత్రం ఆమె ఏదో విషయంలో గట్టిగానే హర్ట్ అయినట్టు అర్థం అవుతుంది. మరి ప్రియాంక చోప్రా పెట్టే పోస్టులు ఎవరిని ఉద్దేశించి పెడుతోంది అనేది తెలియాల్సి ఉంది. ఇక ప్రియాంక చోప్రా రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తన బాల్యంలో ఎదుర్కొన్న చేదు సంఘటనల గురించి కూడా బయట పెట్టింది.

# విజయ్ దేవరకొండ మీద నెగటివిటి పోయిందా?



హీరోగా ఎంట్రీ ఇచ్చి తక్కువ టైమ్ లోనే ఎక్కువ క్రేజ్ సంపాదించుకున్నాడు. ఏకంగా స్టార్ హీరోగా మారాడు. ఇదంతా ఎవరి కోసమో ఇప్పటికే అర్థమైపోయింటుంది. ఆయనే విజయ్ దేవరకొండ. ఎలాంటి సినీ బ్యాక్ గ్రౌండ్ లేదు.. కానీ సినిమాల్లో నటించాలనే తపన.. అనేక మంది హీరోల్లాగే నిర్మాతల చుట్టూ తిరిగాడు. హీరోగానే కాదు.. ఏ రోల్ అయినా చేస్తానని ఫిక్స్ అయ్యాడు. వచ్చిన చిన్న పాత్రలు వదులుకోకుండా నటించాడు. కట్ చేస్తే.. హీరోగా ఎంట్రీ ఇచ్చి తక్కువ టైమ్ లోనే ఎక్కువ క్రేజ్ సంపాదించుకున్నాడు. ఏకంగా స్టార్ హీరోగా మారాడు. ఇదంతా ఎవరి కోసమో ఇప్పటికే అర్థమైపోయింటుంది. ఆయనే విజయ్ దేవరకొండ. మూవీ రిజల్ట్ తో సంబంధం లేకుండా వరుస సినిమాల్లో నటిస్తున్నారు విజయ్. ఓ రేంజ్ లో క్రేజ్ దక్కించుకుని దూసుకుపోతున్న ఆయన.. ప్రస్తుత యూత్ కు బ్రాండ్ ఐకాన్ గా మారారు. వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ సందడి చేస్తున్న విజయ్.. ఇప్పుడు వివిధ పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్నారు. రీసెంట్ గా కింగ్ డమ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దేవరకొండ బాయ్.. ఇప్పుడు మరో రెండు బడా సినిమాల్లో నటిస్తున్నారు. నువ్విలా సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చిన విజయ్.. ఫస్ట్ రెండు చిత్రాలతో ఎలాంటి గుర్తింపు సంపాదించుకోలేదు. ఆ తర్వాత నాని ఎవడే సుబ్రహ్మణ్యం మూవీతో ఒక్కసారిగా అందరి దృష్టిలో పడ్డారు. పెళ్లి చూపులు మూవీతో హీరోగా మారిన విజయ్.. అర్జున్ రెడ్డి సినిమాతో కొత్త ట్రెండ్ సెట్ చేశారు. బాక్సాఫీస్ వద్ద వేరే లెవెల్ హిట్ ను సొంతం చేసుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక సినిమాల్లో నటిస్తూ ఫుల్ గా సందడి చేస్తున్నారు. అదే సమయంలో విజయ్ లో ఇప్పుడు చాలా ఛేంజ్ వచ్చిందని సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఈ మధ్య డౌన్ టు ఎర్త్ లో మాట్లాడుతున్నారనే చెప్పాలి. నిజానికి.. విజయ్ కు సోషల్ మీడియా లో కాస్త నెగిటివిటీ ఉండేది. యాటిట్యూడ్ సహా వివిధ విషయాల్లో ట్రోల్స్ వచ్చేవి. కొంతమంది ఆడియన్స్, నెటిజన్లు.. ఆయనను చాలా విమర్శించేవారు. విజయ్ కు యాటిట్యూడ్ ఎక్కువగా ఉందనే అనేవారు. లైగర్ టైమ్ లో అది చాలా కనిపించింది. యాంటీ ఫ్యాన్స్ కూడా క్రియేట్ అయ్యారు. నిజానికి యాటిట్యూడ్ కాదు అది.. విజయ్ ఎప్పుడూ హానెస్ట్ గా మాట్లాడుతుంటారు. తనకు ఏం అనిపిస్తే అదే బయటకు వ్యక్తపరుస్తారు. మనసులో అనిపించిందే.. ఆయన నోటి నుంచి మాట రూపంలో బయటకు వస్తుంది. దీంతో చాలా నెగిటివిటీ వచ్చేది. అయితే ఆ విషయంలో విజయ్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారో లేక మరేం జరిగిందో తెలియదు గానీ.. ఇప్పుడు చాలా మార్పు కనిపిస్తుందనే చెప్పాలి. ఇప్పుడు కూడా తనకు అనిపించింది మాట్లాడుతున్నా.. అది డౌన్ టు ఎర్త్ గానే ఉంటుంది. మీడియా ముందుకు వచ్చినా, ఏ ఈవెంట్స్ లో అయినా కాస్త డిఫరెంట్ గానే కనిపిస్తున్నారు. యాటిట్యూడ్ అని విమర్శించిన వారి నోళ్లు మూయిస్తున్నారు. ప్రజలకు బాగా చేరువయ్యారు. వాళ్లు కూడా విజయ్ ను బాగా అర్థం చేసుకున్నట్లు కనిపిస్తున్నారు. యాటిట్యూడ్ కాదు.. కేవలం సూటిగా ఏది అనిపిస్తే అదే విజయ్ మాట్లాడుతారని తెలుసుకున్నారు. దీంతో ఇప్పుడు విజయ్ పై ఉన్న నెగిటివిటీ పోయినట్టు కనిపిస్తుంది. ఆయన రీసెంట్ మూవీ కింగ్ డమ్ ప్రమోషన్ల సమయంలో విజయ్ మాట్లాడితే పాజిటివ్ ఎనర్జీ క్రియేట్ అయింది. అ సమయంలో ఇప్పుడు విజయ్ ను టాప్ లో కూర్చోబెట్టేందుకు ఆడియన్స్ కూడా సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్నారు.

# అందరూ విలన్ ను చేయాలని చూశారు



అసలు విషయానికొస్తే టాలీవుడ్ లో నటుడిగా మంచి గుర్తింపును సంపాదించుకున్న సత్యదేవ్ హీరోగా మాత్రం తనను తాను ఎలివేట్ చేసుకోలేకపోతున్నారు. సినీ ఇండస్ట్రీకి చాలా మంది వస్తూంటారు. కానీ అందులో కొందరు మాత్రమే తమకంటూ ఓ స్పెషల్ ఐడెంటిటీని క్రియేట్ చేసుకోవాలని ప్రయత్నిస్తూ ఉంటారు. ఆ గుర్తింపు కోసం ఎంత కష్టమైనా సరే ఆలోచించకుండా ముందుకెళ్తూ ఉంటారు. అయితే ఎంత కష్టపడినా సినీ ఇండస్ట్రీలో వారి కష్టానికి తగ్గ గుర్తింపు వస్తుందని చెప్పలేం. దానికి లక్ కూడా కలిసిరావాలి. కింగ్‌డమ్ సినిమాతో మెప్పించిన సత్యదేవ్ అసలు విషయానికొస్తే టాలీవుడ్ లో నటుడిగా మంచి గుర్తింపును సంపాదించుకున్న సత్యదేవ్ హీరోగా మాత్రం తనను తాను ఎలివేట్ చేసుకోలేకపోతున్నారు. సత్యదేవ్ హీరోగా పలు సినిమాలు చేసినప్పటికీ వాటిలో ఏదీ కమర్షియల్ గా బ్లాక్ బస్టర్ అవలేదు. మంచి నటుడు, అంతకు మించిన పెర్ఫార్మర్ కూడా. రీసెంట్ గా వచ్చిన కింగ్‌డమ్ సినిమాతో నటుడిగా మరోసారి ప్రూవ్ చేసుకున్నారు సత్యదేవ్. ఆ టైమ్ లో చాలా బాధేసింది కింగ్‌డమ్ సినిమా రిలీజై మంచి రెస్పాన్స్ అందుకున్న నేపథ్యంలో సత్యదేవ్ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తనను విలన్ చేయాలని చాలా మంది చూసినట్టు చెప్పారు. ఓ పెద్ద నిర్మాత ఒకరు తనను ఒక సందర్భంలో కలిసి ఆయన నిర్మించే సినిమాలో విలన్ గా చేయమన్నారని, తనకు హీరో అవాలనే కోరిక ఉండటంతో విలన్ గా చేయనని చెప్పానని సత్యదేవ్ చెప్పారు. దానికి ఆ నిర్మాత ఎందుకు విలన్ గా చేసుకోవచ్చు కదా, విలన్ గా అయి, సినిమాలు చేస్తే పెద్ద హీరోలంతా నిన్ను కనీసం మూడు నాలుగు సినిమాల్లో పెట్టుకుంటారు. నీ సినిమాలు ఎలాగూ ఆడవు కదా అని తన ముఖం మీదే చెప్పాడని, ఆయన మాటలకు చాలా బాధేసిందని చెప్పారు. బాగానే యాక్ట్ చేస్తా కదా ఎందుకు నా సినిమాలు ఆడట్లేదనే యాంగిల్ లో మాత్రమే తాను ఆలోచించేవాడినని సత్యదేవ్ చెప్పారు. ఆ కారణంతోనే గాడ్ ఫాదర్ చేశా చుట్టుపక్కల వాళ్లు మత్రం బాగా నటిస్తావు కదా విలన్ అయిపో అనేవారు, కానీ తాను మాత్రం బాగా చేస్తే హీరో అవాలి కానీ విలన్ అవడమేంటనుకునే వాడినని చెప్పారు. అయితే తనకు విలన్ గా చేయడం ఇష్టం లేకపోయినా గాడ్ ఫాదర్ సినిమాలో ఆ రోల్ చేయడానికి ఓ కారణం ఉందని, చిరూ సినిమాలో నటిస్తే, డైరెక్టర్ల కంట్లో పడి తనకు అవకాశాలొస్తాయని కన్విన్స్ చేయడంతోనే ఆ సినిమా చేసినట్టు సత్యదేవ్ చెప్పుకొచ్చారు.

# అనసూయని చూసి కన్నీళ్లు పెట్టుకున్న రష్మీ.. దెబ్బకు గొడవలకు క్లారిటీ!



బుల్లితెరపై గత పుష్కర కాలంగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న ఏకైక కామెడీ షో జబర్దస్త్. బుల్లితెరపై గత పుష్కర కాలంగా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న ఏకైక కామెడీ షో జబర్దస్త్. ఈ ఏడాదికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఒక ఈవెంట్ ను చాలా ఘనంగా నిర్వహించారు నిర్వాహకులు. ఇప్పటికే ఈ ఈవెంట్ కి సంబంధించిన రెండు ఎపిసోడ్లను టెలికాస్ట్ చేయగా.. అవి బాగా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇప్పుడు మరో ప్రోమోని పంచుకున్నారు. ఈ ప్రోమోలో స్టేజ్ పై అనసూయను చూడగానే రష్మీ కన్నీళ్లు పెట్టుకుంది. ఆమెను హగ్ చేసుకుని తన బాధను వ్యక్తం చేసింది. అంతేకాదు గతంలో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న వార్తలకు ఒక్కసారిగా క్లారిటీ ఇచ్చారు ఈ లేడీ యాంకర్లు. ప్రస్తుతం ఈ ప్రోమో వైరల్ గా మారింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. జబర్దస్త్ షోలో 9 సంవత్సరాల పాటు యాంకర్ గా చేసి భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది అనసూయ. అయితే అనూహ్యంగా ఈ షోకి బ్రేక్ ఇచ్చి ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ అందరిని ఆకట్టుకుంటోంది . అయితే సినిమాలు చేస్తోంది కానీ బుల్లితెరపై తన ఇష్టాన్ని చంపుకోలేదు. అలా ఈ మధ్య ఒక షోలో జడ్జిగా వ్యవహరించిన విషయం తెలిసిందే. కానీ జబర్దస్త్ షోలో మళ్లీ కనిపించలేదు.. ఇప్పుడు మళ్లీ ఇన్నేళ్ల తర్వాత జబర్దస్త్ షోలో కనిపించడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు. ఇకపోతే అనసూయ ఇప్పుడు జబర్దస్త్ షోలో పాల్గొనడమే కాకుండా.. తోటి యాంకర్ రష్మితో తనకున్న విభేదాలపై తొలిసారి స్పందించింది. స్టేజ్ పైకి రాగానే అనసూయ మాట్లాడుతూ.. జీవితం బోలెడన్ని అవకాశాలు ఇవ్వదు అంటారు.. అయితే నేను మాత్రం తప్పకుండా ఇస్తుంది అంటాను. నేను కొన్ని ప్యాచెస్ చేయడానికి బ్యాలెన్స్ ఉన్నాయి. అంటూ స్టేజ్ మీదకు వచ్చి రష్మిని హగ్ చేసుకుంది. దీంతో వెంటనే రష్మీ కన్నీళ్లు పెట్టుకుంది. ఆ తర్వాత అనసూయ మాట్లాడుతూ..ఎవరికీ తెలియని కొన్ని విషయాలు ఇప్పుడు ఈ ప్యాచ్‌అప్ వల్ల తెలిసిపోయేలా ఉన్నాయి.. అయ్యో వీళ్ళిద్దరూ మాట్లాడుకోవట్లేదా అని అనసూయ చెబుతుండగానే.. మధ్యలో రష్మీ కలుగజేసుకొని ఇదేదో వాట్సప్ లేదా ఫోన్ చేసి మాట్లాడుంటే అయిపోయేది కదా అని అనింది..అలా అయితే చాలా ఈగోలు అడ్డొస్తాయి.. ఇలా అయితే బెటర్ అంటూ అనసూయ స్టేజ్ పైనే నవ్వేసింది.. మొత్తానికి అయితే ఇందుకు సంబంధించిన ప్రోమో ఇప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకొంటుంది. ఈ ప్రోమోతో వీరిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయంటూ వచ్చిన వార్తలకు... ఫులిస్టాప్ పడిందని చెప్పవచ్చు. రష్మీ విషయానికి వస్తే.. ఇప్పటికీ జబర్దస్త్ తో పాటు శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి షోలలో యాంకర్ గా చేస్తోంది. ఈమె కూడా మొదట్లో హీరోయిన్ గా ప్రయత్నం చేసినా.. అవకాశాలు తలుపుతట్టక పోయేసరికి జబర్దస్త్ లోకి అడుగు పెట్టింది. ఇక్కడే పలు షోలు చేస్తూ ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తోంది.

# నడుము అందంతో మత్తెక్కిస్తున్న తివారీ



ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా రాణించాలంటే మొదట సోషల్ మీడియాలో పాపులారిటీ దక్కించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. హీరోయిన్‌గా చిన్న సినిమాలో నటించాలి అంటే ఇన్‌స్టాలో మినిమం మిలియన్ ఫాలోవర్స్ ఉండాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియా ద్వారా పాపులారిటీ సొంతం చేసుకున్న వారికి ఆటోమేటిక్‌గా ఆఫర్లు వస్తూ ఉంటాయి. అంతే కాకుండా సోషల్ మీడియాలో వారిని అనుసరించే ఫాలోవర్స్ సంఖ్య ఆధారంగా సినిమాల్లో నటించినందుకు గాను పారితోషికం ఇవ్వడం జరుగుతుంది. అందుకే హీరోయిన్‌గా నటించాలని ఆసక్తి ఉన్న వారు మొదటి నుంచే సోషల్ మీడియాలో తమ అందమైన ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. ప్రస్తుతం బాలీవుడ్ అప్‌కమింగ్ హీరోయిన్ పాలక్ తివారీ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి కొన్నాళ్లే అయినా అప్పుడే ఈమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా అయిదు మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్నారు. చాలా తక్కువ సమయంలోనే ఈ అమ్మడు ఈ స్థాయి ఫాలోవర్స్‌ను దక్కించుకుంది. అందుకు కారణం ఈమె షేర్ చేసే అందమైన ఫోటోలు అనడంలో సందేహం లేదు. హీరోయిన్‌గా ఇండస్ట్రీలో ఆఫర్లు దక్కించుకుంటూ మెల్ల మెల్లగా కెరీర్‌ను బిల్డ్ చేసుకుంటున్న పాలక్ తివారీ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న అందాల ఆరబోత ఫోటో షూట్స్ కారణంగా ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం.నడుము, నాభి అందాలతో మతి పోగొడుతోంది పాలక్ తివారీ తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ నా సొంతం అంటూ ఈ ఫోటోలతో నిరూపించుకుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. వైట్ డ్రెస్ లో క్లీన్ బ్యూటీ అన్నట్లుగా స్కిన్ షో చేసింది. నడుము, నాభి అందం చూపిస్తూ మతెక్కిస్తున్న ఈ అమ్మడి అందానికి ఫిదా అవుతున్న వారు చాలా మంది ఉన్నారు. సోషల్ మీడియాలో ఇంతగా అందాల అరబోత చేస్తున్న పాలక్ తివారీకి పాపం దక్కాల్సిన స్థాయిలో ఆఫర్లు దక్కడం లేదు అనేది కొందరి అభిప్రాయం. సోషల్ మీడియాలో ఇదే రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే తప్పకుండా ముందు ముందు అయినా బాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా ఆఫర్లు సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com